


రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## ప్రతిష్టాత్మకంగా సీఎం కప్

**కొత్తూర్, డిసెంబరు 7, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ నిర్వహణలో భాగంగా మండల స్థాయి క్రీడాపోటీలు ఈనెల 10నుండి 12వరకు మూడు రోజుల పాటు జరగనున్నాయి. ఈపోటీలలో వాలీబాల్, ఖోఖో, ఖబడ్డీ, అథ్లెటిక్స్, యోగవంటి క్రీడలు నిర్వహించబడతాయి. క్రీడలు పోటీలు కొత్తూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించబడతాయి. పాల్గొనే క్రీడాకారులకు సూచనలు కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డు, గ్రామాల క్రీడాకారులు తాము చెందిన టీంలతో పాల్గొనాల్సిందిగా కోరబడింది. సంప్రదించవల్సిన అధికారులు జడ్పీహెచ్ఎస్ ఇన్ముల్ నర్వ పీడీ శ్రీలత(9704941074), జడ్పీహెచ్ఎస్ పెంజర్ల పీడీ మోనాలిసా(6305248491), జడ్పీహెచ్ కొత్తూర్ పీడీ జి.నవనీత(9963081675) ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు ఎంపీడీవో, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎంఈవో సమన్వయం చేస్తున్నారు.క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను ప్రదర్శించగలరని అధికారులు తెలిపారు.

## తాగిన మత్తులో సీసాతో యువకుడిపై దాడి

**చేవెళ్ళ, డిసెంబరు 7, ప్రభాతవార్త**

తాగిన మైకంలో బీర్ సిసాతో యువకుడిపై దాడి చేసిన సంఘటన చేవెళ్ల పరిధిరలో శనివారం రాత్రి జరిగింది. స్దానికుల కథనం ప్రకారం చేవెళ్ల మండల అంతారం గ్రామానికి చేందిన రమేష్ చేవెళ్లలోని ఓ మంగళి దుకాణంలో పనిచేస్తుస్తాడు. మందు తాగేందుకు శంకర్‌పల్లి రోడ్డులో వైన్స్‌లో మద్యం తాగేందుకు వెళ్లి తాగుతుండగా అక్కడే మద్యం తాగున్న వికారాబాద్‌కు చేందిన శ్రావన్‌కుమార్‌తో పాటు మరో వ్యక్తి మద్యం తాగుతున్నారు. రమేష్‌కు ర్రావన్‌కుమార్‌లకు తాగిన మైకంలో గోడవ జరింది.ఈ గోడవలో శ్రావన్‌కుమార్ ఖాళీ బీర్ సీసాతో రమేష్‌పై తలపై గట్టిగ కోట్టడంతో రమేష్ తలకు తీవ్రగాయమైంది. తీవ్ర రక్తం కారుతున్న రమేస్‌ను అసుపత్రికి తరలించి దాడికి పాల్పడిన శ్రావన్‌కుమార్‌ను చేవెళ్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కెసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# తెల్లబోయిన పత్తి రైతు

**జిన్నింగ్ మిల్లులో తూకాల జిమ్మిక్కు**
**తేమ కొర్రితో మద్దతు ధరకు నోచుకోని రైతన్న**
**నకిలీ భూమి పాస్‌బుక్ జిరాక్స్‌లు సమర్పించి మద్దతు ధరకు విక్రయిస్తున్న దళారులు..**



సాయిబాబా జిన్నింగ్ మిల్లులో పత్తిని అన్‌లోడింగ్ చేస్తున్న జిన్నింగ్ మిల్లు సిబ్బంది

**వికారాబాద్,డిసెంబరు 7, ప్రభాతవార్త:** పత్తి రైతు దళారుల చేతిలో చిత్తవుతున్నాడు. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఆశించిన దిగుబడి రాక, పంట పెట్టుబడి భారం, కూలీల భారం పెరిగిపోవడంతో లాభం మాట అటుంచి, చేసిన కష్టానికి ప్రతిఫలం సైతం రావడం లేదంటూ అన్నదాత ఆందోళన చెందుతున్నాడు. దానికి తోడు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సైతం అందడం లేదంటూ నిజమైన రైతులు లబో దిబోమంటున్నారు. అధికారులు, జిన్నింగ్ మిల్లు నిర్వాహకులు, పత్తి కొనుగులో చేసే దళారీ వ్యాపారులు కుమ్మక్కై నిజమైన రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో 2.51 లక్షల ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేశారు. వర్షా భావ పరిస్థితుల వల్ల సగానికి పైగా పంట నష్టం వాటిల్లింది. వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే ఎకరాకు 10 నుంచి 15 క్వింటాళ్ళ వరకు పత్తి పంట దిగుబడి వచ్చేదని, ప్రస్తుతం ఎకరాకు 5 నుంచి 8 క్వింటాళ్ళ దిగుబడి మాత్రమే వస్తుందని రైతులు వాపోతున్నారు. పెట్టుబడి సైతం తడిసి మోపెడైందని, పత్తిని తీసేందుకు కూలీల కొరత కారణంగా కూలీల ధరలు సైతం పెరిగాయి. పత్తిని తీసేందుకు గతంలో కిలోకు రూ.5 చొపున క్వింటాళుకు రూ.500 ఇచ్చేవారమని, ప్రస్తుతం కిలో పత్తి తీస్తే 10నుంచి 12 రూపాయల చొప్పున, క్వింటాళుకు 1000 నుంచి 1200 రూపాయలు కూలీలకు చెల్లిస్తున్నామని రైతులు పేర్కొంటున్నారు.

ప్రభుత్వం క్వింటాళు పత్తి మద్దతు ధర రూ.7,521 ప్రకటించగా, గత మూడు రోజుల క్రితం 75 రూపాయలు తగ్గించింది. అనగా ప్రస్తుతం క్వింటాళు పత్తి మద్దతు ధర రూ.7,446 ఉంది. జిల్లా వ్యాప్తంగా 14 జిన్నింగు మిల్లులో 14 సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కొనుగోలు కేంద్రాల్లో పూర్తి మద్దతు ధర పొందాలంటే రైతు పండించిన పత్తి పంట తేమ శాతం 8 శాతానికి మించకూడదు. 8 నుంచి 12 తేమ శాతం ఉన్న పత్తికి, 1 శాతానికి రూ.75 చొప్పున ధర తక్కువగా నిర్ణయించి కొనుగోలు చేస్తారు. 12 శాతానికి మించి తేమ శాతం ఉన్నట్లైతే సీసీఐ కేంద్రాల్లో కొనుగోలు చేయరు. ప్రైవేటు వ్యాపారులకే పత్తిని విక్రయించుకోవాల్సి ఉంటుంది. ఇదే అవకాశంగా భావించిన సీసీఐ కొనుగోలు కేంద్రం అధికారులు తేమ కొర్రీ పెట్టి రైతుల వద్ద నుంచి అడ్డగోలుగా పత్తిని కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్వింటాళు పత్తికి రూ.500 నుంచి వెయ్యి రూపాయల వరకు ధర తగ్గించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు వాపోతున్నారు.

జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాలకు రైతులు పత్తి పంటను వాహనాల్లో తీసుకురావడం జరుగుతుంది. ఇక్కడ జన్నింగ్ మిల్లు నిర్వాహకులు తూకాల్లో జిమ్మిక్కులు చేస్తున్నారనే ఆరోపణలు రైతుల నుంచి వినిపిస్తున్నాయి. రైతులు పత్తి లోడ్‌తో తీసుకువచ్చిన వాహనాన్ని ముందుగా వే బ్రిడ్జిలపై ఉంచి తూకం చేసి అన్‌లోడ్ చేస్తారు. తదనంతరం ఖాళీ వాహనాన్ని సైతం తూకం చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వే బ్రిడ్జి పై ఉంచినప్పుడు రైతుకు చూపించకుండానే సంబంధిత అధికారులు ఇన్ని క్వింటాళ్ళు పత్తి తూకం అయ్యిందని చెబుతారు. దీంతో రైతుకు ఎంత తూకం అయ్యిందని తెలియడం లేదు. సంబంధిత అధికారి తక్‌పట్టీ చేతుల్లో పెడితే తప్ప ఎంత తూకం అయ్యిందో ఎవరూ చెప్పడం లేదని రైతులు వాపోతున్నారు. దీన్ని బట్టి అధికారులు, జిన్మింగ్ మిల్లు నిర్వాహకులు కుమ్మక్కై తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

గ్రామాల్లో ఉండే రైతులు గ్రామ, మండల కేంద్రాల్లోని ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్ దుకాణాల్లో పిచికారి మందులు, ఎరువులు వంటివి అప్పుగా తీసుకోవడం జరుగుతుంది. రైతులు తీసుకున్న పిచికారి మందులు, ఎరువుల మొత్తం డబ్బులకు 3 నుంచి 5 శాతం వరకు వడ్డీ సైతం సంబంధిత ఫెస్టిసైడ్ దుకాణా దారులు వడ్డీ లెక్కగడతారు. పత్తి పంట చేతికి రావడంతో ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్ దుకాణా నిర్వాహకులు రంగంలోకి దిగి, పత్తి పంటను తమకే విక్రయించాలంటూ రైతులపై వత్తిడి తెస్తున్నారు. మద్దతు ధర కంటే తక్కువ ధరకు రైతుల వద్ద నుంచి అడ్డగోలుగా కొనుగోలు చేస్తున్నారు. దాంతో పాటు రైతుల నుంచి భూమి పాసు పుస్తకం జిరాక్స్‌లు తీసుకుని, పత్తి లోడ్ వాహనాలను నేరుగా సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరకు పత్తిని రైతుల పేర్ల మీద



జిన్నింగ్ కోసం పత్తిని తరలిస్తున్న దృశ్యం

విక్రయిస్తున్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు పడిన వెంటనే రైతును బ్యాంకుకు తీసుకెళ్ళి డబ్బులు విత్‌డ్రా చేయించుకుని, బాకీ ఉన్న డబ్బులు, విక్రయించిన పత్తికి సంబంధించిన డబ్బులు లాగేసుకుంటున్నారు. పాత బాకీలు వసూలు చేసుకోవడంతో పాటు మద్దతు ధర కూడా దళారీ వ్యాపారులకే దక్కడంతో వారి వ్యాపారం మూడు పువ్వులు..ఆరు కాయలు అన్న చంధంగా మారింది.

**58 వేల మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేశాం**
**సారంగపాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి**

ఇప్పటి వరకు సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా 58 వేల మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేశామని, ఇంకా 42 వేల మెట్రిక్ టన్నుల పత్తి రావచ్చని అంచనా ఉందని జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 14 కొనుగోలు కేంద్రాల్లో లక్ష మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని, అంచనా సైతం లక్ష మెట్రిక్ టన్నులు పత్తి రావచ్చని భావిస్తున్నామని అన్నారు. తూకాల్లో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నామని, ఎవరైన రైతుల భూమి పాస్ పుస్తకం జిరాక్స్‌లు తీసుకువస్తే, రైతు కుటుంబ సభ్యులు ఉంటేనే మద్దతు ధర చెల్లిస్తున్నామని, భూమి జిరాక్స్ ఉండి రైతు, రైతు కుటుంబ సభ్యులు రాని పక్షంలో అలాంటి వారి పత్తిని కొనుగోలు కేంద్రంలో అనుమతించడం లేదని స్పష్టం చేశారు.




ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు

## పారిశుధ్య కార్మికులకు అండగా ఉంటాం

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, డిసెంబరు 7 ప్రభాతవార్త :** మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భరోసా ఇచ్చారు. మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికుల ఉద్యోగాల క్రమబద్ధీకరణ, జీతాల పెంపు, సరైన పని సమయాల నిర్వహణ కోసం చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలో అంకితభావంతో పనిచేసే 120 మంది కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు షాద్‌నగర్ యొక్క పరిశుభ్రత, పారిశుధ్యాన్ని నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అయినప్పటికీ వారి ముఖ్యమైన సహకారం ఉన్నప్పటికీ, వారిలో చాలా మంది సక్రమంగా లేదా తాత్కాలికంగా ఉద్యోగ స్థితి, సరిపోని జీతాలు మరియు అత్యధిక పని గంటలతో అనిశ్చితి నెలకొందని పేర్కొన్నారు. ఈ అంశాల నేపథ్యంలో కార్మికుల అభివృద్ధికి చర్యలను పరిగణలోకి తీసుకోవాలని ఎమ్మెల్యేను అభ్యర్థించారు. ఉద్యోగాల క్రమబద్ధీకరణ, మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు శాశ్వతమైన, ఉపాధి కల్పించాలని, నగర సంరక్షణకు రోజువారీగా సహకరిస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత, స్థిరత్వం హామీ ఇవ్వాలని, మున్సిపల్ స్వీపర్లకు ప్రస్తుత జీతాలు సరిపోవని, పెరుగుతున్న జీవన వ్యయానికి సరిపోలడం లేదన్నారు. ఈ అంశాలను పరిగణిస్తారని లేవనెత్తిన సమస్యలను పరిష్కరించడంలో మీ జోక్యాన్ని దయతో స్వీకరించాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే, మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై మున్సిపల్ కమిషనర్లు, ఆయా మండలాల ఎంపిడిఓలు, ఎంపీఓ లు, తహశీల్దార్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ, పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మొబైల్ యాప్ ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును,వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్ లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను వివరించారు. క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇతర సిబ్బంది అందరికి యాప్ ద్వారా సర్వే జరపాల్సిన విధానంపై అన్ని మండలాలలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఎంపిడిఓలు, ఎం పి ఓ లు, తహసీల్దార్లను ఆదేశించారు. సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగునంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావు లేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, సిరాజుద్దీన్ హౌసింగ్ ఏఈ. మహమ్మద్ ఖలీముద్దీన్, సయ్యద్ మొక్రంబాబా, డీఈ లు, సాజిద్, ఎం.చందర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలపై అధికారుల ఉక్కుపాదం



అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న అధికారులు

**భారీ బందోబస్తు మధ్య కూల్చివేతలు**

**శంషాబాద్. డిసెంబరు 7 ప్రభాతవార్త** శంషాబాద్ పట్టణం లోని హెచ్ఎండిఏ స్థలంలో అక్రమంగా వెలిసిన కట్టడాలను అధికారులు శనివారం కూల్చివేశారు. ఆర్.జి.ఐఏ ఎయిర్ పోర్ట్ శంషాబాద్ ప్రధాన రహదారి అయిన ట్రంపెట్ రోడ్డు. హైద రాబాద్ బెంగళూరు జాతీయ రహదారి పక్కన వెలసిన అక్ర మ కట్టడాలను హెచ్ఎండిఏ అధికారులు భారీ పోలీసు బం దోబస్తు మధ్యన సోమవారం లీలమట్టం చేశారు. ట్రంపెట్ రోడ్డు స్థల సేకరణ సమయంలో ఈ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. అయినప్పటికీ కొందరు వ్యక్తులు ఆ స్థలంలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలకు పాల్పడ్డారు. దీనిపై పలు ఫిర్యాదులు అందడంతో స్పందించిన హెచ్ఎండిఏ అధికారు లు భారీ బందోబస్తు మధ్యన వచ్చి వాటిని కూల్చివేశారు. హెచ్ఎండిఏ స్థలాల్లో కానీ ప్రభుత్వ స్థలాల్లో కానీ ఎవరైనా అక్రమ నిర్మాణాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని డిప్యూటీ కలెక్టర్ షర్మిల హెచ్చరించారు. ఒకసారి కూల్చివేసిన తర్వాత మరోసారి ఆ స్థలాల ఆక్రమణకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆమె హెచ్చరించారు.

# కానిస్టేబుల్ నాగమణి హత్య కుల దురహంకారమే..

## జై భీం యూత్ అధ్యక్షులు మరాటి వివేక్

**యాచారం డిసెంబరు 6 ప్రభాత వార్త.** రాయపోల్ ఘటన నాగమణి హత్య ముమ్మాటికీ కుల దురహంకార హత్యేనని జై భీం యూత్ అధ్యక్షులు మరాటి వివేక్ అన్నారు. శనివారం యాచారం మండలం పరిధిలోని నంది వనపర్తి గ్రామంలోని జై భీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ అధ్యక్షులు మారాటి వివేక్ ఆధ్వర్యంలో ఉన్మాద చర్యను ఖండిస్తూ నాగమణి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో కోవతులతో శ్రద్ధాంజలి పాటించారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ..రాయపోలు గ్రామం లో ఇటీవల జరిగిన కానిస్టేబుల్ నాగమణి హత్య ముమ్మాటికీ కుల దురహంకారం తో పరువు కోసమే జరిగిందని దీనిని ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. నందివనపర్తి గ్రామంలో ని జై భీం ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ సభ్యులు అభిప్రాయపడ్డారు. హత్యను తీవ్రంగా ఖండిస్తూనామని అన్నారు. ఇది కేవలం మాల కులస్థుడిని పెళ్లి చేసుకుందన్న కారణం తోనే జరిగిన హత్య అని దీన్ని కొన్ని కుల సంఘాలు ఆస్తి తగాదా గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తూ బాధితుడు శ్రీకాంత్ పైకి నెపం నెట్టేసే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. నచ్చిన వారిని పెళ్లి చేసుకోవచ్చునేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని కేవలం కుల వివక్షతో సొంత అక్క ప్రాణాలు తీయడం దుర్మార్గమైనది అని నిందితుడిని కఠినంగా శిక్షించాలని అలాగే శ్రీకాంత్ కి ప్రాణ హాని ఉన్నందున పోలీసులు భద్రత కల్పించాలని ప్రభుత్వం స్పందించి శ్రీకాంత్ కి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు తెలగమల్ల నరేందర్ , ప్రశాంత్, మరాఠి నర్సింహా, పెరుమాళ్ళ స్వామి, పెరుమల్ల బుగ్గారాములు , భూపతి భరత్, సువర్ణ, బుగ్గమ్మ, ఉమాదేవి, లక్ష్మమ్మ, భవాని తదితరులు పాల్గొన్నారు.



నాగమణి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జై భీమ్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, పెద్దలు



చేవెళ్ల మండల కేంద్రంలో గ్రంథాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

## ప్రతి ఒక్కరు విద్యనభ్యసించాలి

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్ళ, డిసెంబరు 7, ప్రభాతవార్త** ప్రతి ఒక్కరు విద్యనభ్యసించాలి, చదువుకోవాలన్న తపన ఉండాలని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో గ్రంథాలయ భవనానికి భూమి పూజ చేశారు.ఈ సందర్బంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ విద్యను ప్రతి ఒక్కరికి చెరువ చేయాలన్న లక్ష్యంంతో గ్రంథాలయంకు నూతన భవనంను నిర్మిస్తున్నామన్నారు. విద్యార్దులకు యువతకు ఉపయోగపడే విధంగా రూ.1 కోటి 80 లక్షల నిధులతో గ్రంథాలయ నూతన భవనంకు నిధులు మంజూరు చేశామన్నారు.విద్యార్దులకు మెరుగైన విద్యనందిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో నైపుణ్యం గల విద్యను పోందేందుకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడుతామన్నారు.పోటి ప్రపంచంలో గ్రంథాలయాలు విద్యా బండాగారాలుగా నిలుస్తూ కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. వసతుల కోరకు గ్రంథాలయ భవన అవరణలో మంచి అక్సిజన్, నీడను ఇచ్చే చెట్లను పంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి సధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్,వైస్ చైర్మన్ రాములు, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి,ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి,సీనియర్ నాయకులు మర్పల్లి క్రిష్టారెడ్డి,ఆగిరెడ్డి,ప్రభాకర్, జాంగీర్, రామచంద్రయ్య, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గోన్నారు.



ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలను సన్మానిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

## యువజన కాంగ్రెస్ శక్తి యుక్తులే ప్రభుత్వానికి కీలకం

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, డిసెంబరు 7 ప్రభాతవార్త :** ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ శక్తి యుక్తులే ఎంతో కీలకమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టంచేశారు. శనివారం యువజన కాంగ్రెస్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన పలువురు యువ నాయకులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్ నేతృత్వంలో పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, పార్లమెంటరీ నేత పురుషోత్తం రెడ్డి, సయ్యద్ ఖదీర్, ముబారక్ ఖాన్ తదితరులను యువ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ కీలక భూమిక పోషించాల్సిన అవసరం ఉందన్నారు నాయకులు కృష్ణారెడ్డి, రఘు నాయక్, చల్లా శ్రీకాంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి, చంద్రశేఖర్, జాంగారి రవి, యువజన కాంగ్రెస్ నేతలు అందె మోహన్, పులిమామిడి రాజేష్, ఆమేర్, ప్రేమ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## నిరవధిక సమ్మెకు అనుమతి ఇవ్వండి

**కేశంపేట డిసెంబరు 7 ప్రభాతవార్త** నిరవధిక సమ్మెకు అనుమతి ఇవ్వాలని సమగ్ర శిక్ష అభినయన్ ఉద్యోగాలు శనివారంఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంఈఓ లకు వినతి పత్రాన్ని సమర్పించారు. వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభినయన్ రాష్ట్ర స్థాయి నాయకత్వం పిలుపు మేరకు అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించామని సమగ్ర శిక్షణ ఉద్యో గుల ను విద్యాశాఖలో తెలియనం చేసి పర్మినెంట్ చేయాలని మినిమం పేస్కేల్ ఇవ్వాలి అన్నదే మా ముఖ్య ఉద్దేశమని లేని పక్షంలో మా సమ్మెను కొనసాగిస్తామని అన్నారు. సిఆర్పిరామకృష్ణ, మల్లయ్య, మల్లేష్, కేజీబీవీ ఉపాధ్యాయురాలు నక్షత్ర, వరలక్ష్మి, జ్యోతి, సువర్ణ, కవిత,తదితరులు పాల్గొన్నారు

## సాధ్యం కానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు**

**కుల్కచర్ల, డిసెంబరు 7, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ అమలుకాని హామీలతో ప్రజలను నట్టేట ముంచిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప ఆరోపించారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయం నుంచి పరిగి అసెంబ్లీ కేంద్రం వరకు కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ఆరు గ్యారంటీలు అరవై ఆరు మోసాలకు నిరసనగా రాష్ట్ర నాయకులు గిరమోని శ్రీనివాస్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సౌమ్య వెంకట్రామిరెడ్డి, దిశా అడ్వైజరీ కమిటీ సభ్యుడు జానకి రాంచౌహాన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కాటన్ పల్లి అంజిలయ్యలతో కలిసి బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు చేపట్టిన బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుపరచటం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్, మండల అధ్యక్షుడు జెమిని సూర్యకాంతం, బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, నాయకులు చంద్రలింగం, హన్మంతు, గుడాల వెంకటేష్, నర్సింహారెడ్డి, ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెలమ వివాదంపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ క్లారిటీ

**తప్పుగా భావిస్తే మాటలను ఉపసంహరించుకుంటున్నా**
**శాసనసభ్యుడిని అందరినీ గౌరవిస్తా**

**షాద్‌నగర్, డిసెంబరు 7 ప్రభాతవార్త :** వెలమలను దూషించారన్న వివాదంపై రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందించారు. తన మాటలు వెలమ జాతికి సంబంధించినవిగా భావిస్తే తన మాటలను ఉపసంహరించుకుంటున్నానని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ తను మాట్లాడిన మాటలను వెనక ముందు కత్తిరించి కొన్ని మాటలను మాత్రమే వివాదాస్పదంగా మార్చి కొంత మంది సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని స్పష్టం చేశారు. తను ఒక శాసనసభ్యుడినని అందరి సహకారంతోనే ఎమ్మెల్యేగా మారానని అన్నారు. గత పది ఏళ్లుగా నియంతృత్వ ధోరణి అవలంభించిన కుల్వకుంట్ల కుటుంబం గురించి ఉద్దేశించి తను మాట్లాడానే తప్ప వెలమ సమాజంపై తనకు ఎలాంటి తప్పుడు అభిప్రాయం లేదని క్లారిటీ ఇచ్చారు. ఒకవేళ తన మాటలను తప్పుగా భావిస్తే తాను ఈ మాటలను వెనక్కి తీసుకుంటున్నానని అన్నారు. ఈ మీడియా సమావేశంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందరన రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, బీసీ సెల్ చైర్మన్ చంద్రశేఖర్, గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ



శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వామి భక్తులు

**మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబరు 7 ప్రభాతవార్త :** పాతబస్తీ నయాపూల్ మీనార్ గార్డెన్‌లో శనివారం కన్నుల పండువగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమం జరిగింది. పంచ కిరణ్ యాదవ్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడి పూజోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన దాదాపు ఐదు వందల మంది అయ్యప్ప భక్తులు పూజలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములకు, భక్తులకు అల్పాహార, భోజన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అనిల్ కుమార్ వందలాది మంది అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో ఉత్సాహంగా 2 కె రన్



**అత్తాపూర్ డిసెంబరు7, ప్రభాతవార్త :** ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పోర్ట్స్ అడిషనర్ కమిషనర్ యాదగిరి రావు, జోనల్ కమిషనర్ వెంకన్న ,డిసి రవి కుమార్ లు పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల వేడుకల్లో భాగంగా శనివారం రాజేంద్రనగర్ సర్కిల్‌లో డెయిరీ ఫామ్ జంక్షన్ నుండి బుద్వేల్ రోడ్డు వరకు 2 కె రన్ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎసి యాదగిరి ,జెసి వెంకన్నలు హాజరై మాట్లాడారు... ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈ 2 కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఇలాంటి పరులు పెట్టడంతో యువతీ యువకులకు ,వృద్ధులకు అత్యంత సహాయకరంగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉదయం పూట నడక, రన్నింగ్ వంటివి చేయడం ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ లు రవి కుమార్, జయంత్, సురేందర్, సరిత, అరుణ, ఎస్ఈ మహేశ్వర్, ఈఈ నరేందర్, ఎఎంఓహెచ్ రజనీకాంత్, జోనల్ స్పోర్ట్స్ ఇన్స్‌పెక్టర్ రవూఫ్, శానిటేషన్ సిబ్బంది, పాల్గొన్నారు

## టిపియుఎస్ మండల నూతన సంఘం ఎన్నిక



**అత్తాపూర్ డిసెంబరు7, ప్రభాతవార్త :** టిపియుఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కోట్ల కాశీరావు ఆధ్వర్యంలో శనివారం టిపియుఎస్ (తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం)ను రాజేంద్రనగర్ నూతన మండల శాఖ ఏర్పాటు చేశారు. మండల గౌరవ అధ్యక్షులు వినోద్ కుమార్, మండల అధ్యక్షులుగా మదగని బాలకృష్ణ , మండల ప్రధాన కార్యదర్శిగా గుంజారి బాలకృష్ణ , కోశాధికారిగా అవుల అనిల్ కుమార్ ,మహిళా కన్వీనర్‌గా బుద్ధం విజయమ్మ, మహిళా ఉపాధ్యక్షురాలుగా నాగమణిలు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి టిపియుఎస్ రాజేంద్రనగర్ మండల సభ్యులు ఎంపి రాజు ,గోపాల్ హాజరై నూతన కమిటీకి జిల్లా, మండల సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీడల్లో క్రమశిక్షణ, పట్టుదల ముఖ్యం

### -బాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** క్రీడల్లో క్రమశిక్షణ, పట్టుదల, అభిరుచి వంటి విలువలు ముఖ్యమని బ్యాడ్మింటన్ కోచ్, పద్మభూషణ్ పుల్లెల గోపీచంద్ అన్నారు. ఈమేరకు శనివారం గాడ్సియా స్పోర్టోపియాలో గాడియం సబ్‌జూనియర్ బ్యాడ్మింటన్ ఓపెన్ ఛాంపియన్‌షిప్ 2024 ఐదో ఎడిషన్ పోటీలను చైర్మన్ నిత్యానంద రెడ్డి, సీఈఓ రామకృష్ణా రెడ్డి, స్కూల్ హెడ్ సుధేష్ణ ఛటర్జీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ...యువ క్రీడాకారుల్లో బ్యాడ్మింటన్ స్ఫూర్తిని పెంపొందించేలా భారీ స్థాయిలో ఈ పోటీలు నిర్వహిస్తున్నందుకు గాడియం స్కూల్‌ను అభినందించారు. ఫౌండర్, డైరెక్టర్ కీర్తి రెడ్డి మాట్లాడుతూ పిల్లల అభివృద్ధిలో క్రీడల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈసందర్భంగా గోపీచంద్, చైర్మన్ నిత్యానందరెడ్డి మధ్య జరిగిన స్నేహపూర్వక మ్యాచ్ ప్రారంభోత్సవానికి ఉత్సాహాన్ని నింపింది. కాగా దేశ వ్యాప్తంగా 750 మంది యువ క్రీడాకారులు అండర్11, అండర్13, అండర్15 వయో విభాగాల్లో సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్స్ లో పోటీ పడుతున్నారు.

## లష్కర్ జిల్లా ఏర్పాటుకు సహకరించాలి

### - కేంద్రమంత్రికి వినతి పత్రం అందజేత

**సికింద్రాబాద్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** లష్కర్ జిల్లా ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిని జిల్లాగా ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన కిషన్‌రెడ్డి తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారని సాధన సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం పవన్‌కుమార్ గౌడ్, రవిప్రసాద్‌గౌడ్, బాలరాజ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల భవిష్యత్తుకు కాలేజీ స్థాయి కీలకం : తలసాని

**కంటోన్మెంట్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** కాలేజీ స్థాయి వారి బంగారు భవిష్యత్తు కీలకమని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం సికింద్రాబాద్ ప్యాట్నీ చౌరస్తాలోని ఎస్.వి.ఐటీ ఇంజనీరింగ్ కళాశాల 2004, 2024 ఫ్రెషర్స్‌డే వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ విద్యార్థులు విద్యాపరంగా అభివృద్ధి చెంది మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు పి.ఎల్. శ్రీనివాస్, మాజీ కార్పోరేటర్ ఆకులరూప, ప్రిన్సిపాల్ ఈశ్వర్, డైరెక్టర్లు అనీల్, పద్మారావు, వినోద్, కాశీరత్నం, మురళీ, రవీంద్ర నాథ్ తదితరులు పాల్గొన్నారు.



అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్‌మెంట్ చౌరస్తాలో సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తున్న ఇన్స్‌పెక్టర్ వెంకటరామిరెడ్డి

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆపేలా కేంద్రం చర్యలు తీసుకోవాలి

### ఇండియన్ విశ్వకర్మ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అకృత్యాలను ఆపేలా కేంద్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇండియన్ విశ్వకర్మ ఆఫీసర్స్ బిజినెస్ మ్యాన్, ప్రొఫెషనల్స్ ఫౌండేషన్ ( ఐవీఓబీపీఎఫ్) కోరింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు బి ఎన్ వి రాజశేఖర్ మాట్లాడారు. బంగ్లాదేశ్ లో హిందువులు మరియు ఇతర మైనారిటీలపై జరుగుతున్న అఘాయిత్యాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. భారతదేశం వల్ల స్వాతంత్రాన్ని పొందిన బంగ్లాదేశ్ ప్రస్తుతం అక్కడ మన వారిపై దాడులకు తెగబడటం హేయమైన చర్య అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేసిన సన్యాసి చిన్మోయ్ కృష్ణ దాస్ తో పాటు ఇంకా ఇద్దరు సన్యాసులను వెంటనే విడుదల చేసేలా ఆ దేశం పై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కుల గణనకు సంబంధించి రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ (బిసిబిలో క్రమ సంఖ్య 21) జనాభా ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను పరిశీలించాలని తెలంగాణ ప్రభుత్వం, బిసి కమిషన్ ను ఆయన కోరారు. విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ కులాల (అవుసుల, వడ్ల, కమ్మరి, కంచరి మరియు శిల్పి ఇవి విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మల సంప్రదాయ వృత్తులు) ఐదు ఉపకులాల పేరుతో గణన చేపట్టబడుతోందని, ఈ కారణంగా ఆయా వృత్తులలో నిమగ్నమైన వారు మాత్రమే సర్వేలో కవర్ చేయబడుతున్నారే తప్పా వ్యాపార, ఉపాధి, ఇతర వృత్తిలో నిమగ్నమై ఉన్న వారిని లెక్కించడం లేదన్నారు. ఉపకులాలకు బదులు మొత్తం జనాభాను కవర్ చేయడానికి "విశ్వబ్రాహ్మణ / విశ్వకర్మ అనే కులం పేరుతో సర్వే చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి. కుమార్, రజనీకాంత్, వైఎస్‌వి శ్రీనివాస్ రావుతదితరులు పాల్గొన్నారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న బిఎన్‌వి రాజశేఖర్, రజినీకాంత్, కుమార్ తదితరులు

## బిజెపి బహిరంగ సభకు తరలిన శ్రేణులు




సభకు వెళ్తున్న పార్టీ శ్రేణులు

**జీడిమెట్ల, డిసెంబర్ 7, ప్రభాతవార్త** కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించిన బిజెపి బహిరంగ సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ నుంచి బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అధ్యక్షతన డివిజన్ అధ్యక్షులు సాయినాథ నేత ఆధ్వర్యంలో శనివాకం భారీ ఎత్తున బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యువ మోర్చా మీడియా కన్వీనర్ రేవతి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్, డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మణ్, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రేవతి సింగ్, సీనియర్ నాయకులు రాజు యాదవ్, సదానంద్, నరేష్ గౌడ్, జ్యోతి, రమాదేవి, అంజమ్మ, లక్ష్మణ్ గౌడ్, నవీన్, మహేందర్ రెడ్డి మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టుమిషన్‌ల పంపిణీ

**కంటోన్మెంట్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ తెలిపారు. శనివారం సికింద్రా బాద్ నవకేతన్ కాంప్లెక్స్‌లో వినూత్న ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో మహిళలకు కుట్టు మిషన్‌ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతథిగా హాజరై నిరుపేదలకు 30 ఉచితంగా కుట్టుమిషన్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, వెంకట్, నిత్యానంద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### కెన్నడీ హై ద గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



కెన్నడీ హై ద గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**నిజాంపేట్, డిసెంబర్ 7, ప్రభాతవార్త** కెన్నడీ హై ద గ్లోబల్ స్కూల్‌లో శనివారం 20వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ కళాశాల, సాంకేతిక విద్యావిభాగంలో కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎ.శ్రీదేవసేన ఐఎఎస్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కెన్నడీ హై ద గ్లోబల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్. సుబ్బారెడ్డి, ప్రెసిడెంట్ బి.సుబ్బారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కమాండర్ ఎన్.కృపాకర్‌రెడ్డి, ఎకడెమిక్ డైరెక్టర్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మీ భట్‌లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని, సృజనాత్మకతను పెంపొందింపచేసుకొని ప్రతి సమస్యను విశ్లేషణాత్మకంగా ఆలోచించుకుని స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే విధంగా తీర్చి దిద్దాలంటే తల్లిదండ్రుల ఉపాధ్యాయులు సమిష్టి కృషి అవసరమని తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయ బృంద సహకారంతో అత్యుత్తమ ఫలితాలు సాధించామని, విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీస్తూ ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి తమవంతు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం రాజ్యాజలక్ష్మీ భట్ వార్షిక నివేదికను సమర్పించారు. చదువుతో పాటు క్రీడలు, సాంకేతిక విద్యయందు కూడా ఎక్కువ కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీదేవసేన ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులకు విలువైన బహుమతులు అందజేసి అభినందించారు.

## కష్టాల్లో ఉన్న వారిని ఆదుకుంటే మానవత్వానికి నిదర్శనం : ఎమ్మెల్యే తలసాని



మోండా మార్కెట్‌లో టైలరింగ్ షాప్‌లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**అడ్డగుట్ట, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** కష్టాల్లో ఉన్న వారిని ఆధుకుంటే మానవత్వానికి నిదర్శనమని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మోండా డివిజన్ ఓల్డ్ జైల్ ఖాన వద్ద గత సెప్టెంబర్‌లో వర్షాలకు టైలరింగ్ షాప్‌లు కూలిపోయాయి. వాటి స్థానంలో నూతనంగా నిర్మించిన 7 షాప్‌లను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ టైలరింగ్ వృత్తిని జీవనాదారం చేసుకొని సాగిస్తున్న 6 కుటుంబాల షాప్‌లు కూలిపోవడంతో దుఖ:నికి లోనైయ్యారు. విషయంపై ప్రభుత్వం దృష్టికి తెచ్చిన పట్టించుకోకపోవడంతో బాధితులకు అండగా ఉండాలని ఒక్కో కుటుంబానికి రూ. 20 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు. అదే విధంగా కుటుట మిషన్లను, షాప్‌లను నిర్మించుకోవడానికి సహాయ సహకారాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ ఆకులరూప, బిఆర్ఎస్ అధ్యక్షులు కుల హరిక్రిష్ణ, తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, మేరు సంఘం నాయకులు శ్రీనివాస్, వెంకటేశ్, నర్సింగరావ్, నరేందర్, క్రిష్ణ, సత్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.

## దళిత కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలి

### ఆల్ ఇండియా రక్షణ సేన డిమాండ్





రక్షణసేన నాయకులతో బాధిత కుటుంబాలు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న దళితమహిళా మండలి ఇండ్ల పట్టాల విషయంపై ప్రభుత్వం చొరవ తీసుకుని వారికి న్యాయం చేయాలని ఆల్ ఇండియా రక్షణ సేన జాతీయ అధ్యక్షులు మహ్మద్ సాహిద్ ఖాన్, రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సంఘం జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎల్లమ్మబండ కూకట్‌పల్లిలో 1995లో 200 మంది దళితులకు ఇండ్ల పట్టాలు ఇచ్చారు. అయితే అప్పుడు పట్టాలు ఇచ్చినప్పటికీ వారికి ఇల్లు మాత్రం చూపించలేదు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదన్నారు. దీంతో తమకు పట్టా ఇచ్చి భూమిగురించి స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోలేదన్నారు. దీంతో తమకు పట్టాలు ఉన్నప్పటికీ ఇళ్లు లేకుండా పోయిందన్నారు. ఇదే విషయంపై బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇప్పటి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో దళిత మహిళ మండలి సంఘానికి న్యాయం చేయాలని డిమాండ్ చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున వీరికి పునరావాసం కల్పించి ఇళ్ల పట్టాలు ఉన్న అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డిని కోరారు.

### ఆవును జాతీయప్రాణిగా గుర్తింపు కోసం ఉద్యమించాలి

**రవీంద్రభారతి, డిసెంబరు 7 ప్రభాతవార్త :** శ్రీభారతి ఫౌండేషన్, శ్రీభారతి మ్యూసిక్ అకాడమి సంయుక్త ఆధ్వర్యంలో సంగీత సాహిత్య నృత్యకళావికాస వేదిక, హైదరాబాద్ సమర్పణలో, అంతర్జాతీయ గో సేవా ఇన్స్టిట్యూట్ సౌజన్యంతో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జరిగిన గోమాత గానామృతం ఆడియో సీడి ఆవిష్కరణోత్సవానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ ఆవును జాతీయప్రాణిగా గుర్తింపు కోసం అందరం కలిసికట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రముఖ దర్శకుడు నిట్టల గోపాలకృష్ణ విరచించిన గీతాలను సుప్రసిద్ధ గాయకులు సురేఖ, విజయలక్ష్మి, నళిని, పద్మప్రియ, వినోద్‌బాబు, బాలకామేశ్వరరావు, చింతలపాటి సురేష్, మానసవీణ, డా. కృష్ణస్రవంతి, శివరంజని, హరికథ కళాకారుడు శ్రీరామ్ భట్టర్ తదితరులు గానం చేసిన గోమాత గానామృతం ఆడియో సీడిని అమెరికా న్యూజెర్సీలో స్థిరపడిన సామాజిక సేవా కార్యకర్త డా. రవిశంకర్ ప్రత్యేక అతిథిగా హాజరై సభాధ్యక్షుడు డా. ఓలేటి పార్వతీశం, విశిష్ట అతిథులు జమలాపురం రాధాకృష్ణ, రాజమౌళి గుప్త, శ్రీనివాస్, వాసుశర్మ తదితరులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. గోవును కేంద్రప్రభుత్వం వెంటనే జాతీయ ప్రాణిగా గుర్తించాలని కోరారు. గో సంబంధిత వస్తువులకు తగిన ప్రచారంచేసి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఓలేటి పార్వతీశం అధ్యక్షోపన్యాసంలో గాయకులు సురేష్, వినోద్ బాబు, రాజేష్‌ల స్వరకల్పన మనస్సుకు ఆహ్లాదాన్ని కలిగించే విధంగా ఉందని, గోపాలకృష్ణ రచన, సుప్రసిద్ధ గాయకుల ఆలాపన మళ్లీమళ్లీ వినాలనిపించేరీతిలో పాటలు ఉన్నాయని అభినందించారు.

### జనవరి 30న ఇందిరాపార్క్‌లో గిరిజన గర్జన



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఐక్యవేదిక నాయకులు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** డిమాండ్ల పరిష్కారానికి జనవరి 30న ఇందిరా పార్కులో గిరిజన గర్జన -మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎస్టీ సంఘాల ఐక్యవేదిక, ఏజెన్సీ డిఎస్సీ సాధన సమితి, లంబాడీ హక్కుల పోరాట సమితి తెలిసింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్టీ సంఘాల ఐక్యవేదిక స్టేట్ కోఆర్డినేటర్ గగులోత్ రాజేష్‌నాయక్, ఆదివాసీ సంఘాల రాష్ట్ర కన్వీనర్ పాయం సత్యనారాయణ, చీఫ్ అడ్వైజర్ పోడుగ శ్రీనాథ్, ఏజెన్సీ డిఎస్సీ సాధన సమితి అధ్యక్షులు జాదవ్ సోమేష్ తదితరులు హాజరై ఛలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నోటిఫికేషన్ ప్రకటనలో, ఆర్టికల్ 244(1) అనుసరించి ఏజెన్సీ ప్రాంతాల్లో వందశాతం ఉద్యోగాలను స్థానిక గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన నేపథ్యంలో ఏజెన్సీ డిఎస్సీ, జనరల్ డిఎస్సీ రెండు రకాల నోటిఫికేషన్‌లుగా ప్రకటించాలన్నారు. అలాగే ఎస్టీల 10 రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి తెలంగాణాలోని ఐటిడిఏలలో బ్యాక్ లాగ్ ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆదివాసి విద్యార్థి జేఏసీ ఇర్పాప్రకాశ్ దొర, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, బనోత్ జంపా, సాయి, హనుమంత్‌నాయక్ పాల్గొన్నారు.

## శంకరమఠంలో ఘనంగా హరికథా మహోత్సవాలు



శృంగేరి శంకరమఠంలో భక్త ప్రహ్లాద హరికథాగానం వినిపిస్తున్న శిఖామణి

**హైదరాబాద్, డిసెంబరు 7 ప్రభాతవార్త :** నల్లకుంటలోని శ్రీ శృంగేరి శంకరమఠం ప్రాంగణంలో హరికథా విద్వాంసుడు ఆదిభట్ల నారాయణదాసు 160వ, ఆయన ప్రియ శిష్యుడు నేతి లక్ష్మీనారాయణ భాగవతుల 126వ జయంతి సందర్భంగా హరికథా మహోత్సవములు ఘనంగా ప్రారంభమయ్యాయి. అన్నమయ్య పరివారం తరపున యనమండ్ర వెంకట కృష్ణయ్య, నేతి కుటుంబము నుండి శ్రీనివాస్, చావలి కామేశ్వరరావు దంపతులు, ఉమాదేవి, శారద పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ నారాయణదాసు అనే పేరువింటే 'హరికథ' తెలుగు రాష్ట్రాలలో వెంటనే స్ఫురిస్తాయని, హరికథా రచనవల్లనూ, హరికథా ప్రయోగమువల్లనూ, దాసుగారివలే అఖండ ప్రఖ్యాతిని పొందినవారు వేరొకరు గానరని, దేశములోని రసజ్ఞులందరు పేర్కొన్నారు. నారాయణదాసు నవరస భరితంగా కథాగానము చేయుటలో అందెవేసినచేయ్యని. నారాయణదాసు ఒక్క తెలుగుజాతికే కాక యావద్భారతదేశానికి చిరస్మరణీయులే అని కొనియాడారు. దాసు శిష్యవర్గంలో లక్ష్మీనారాయణ విశిష్ట స్థానమనీ, దాసుకు వీరిమీద పుత్రవాత్సల్యమనీ కూడా అన్నారు. అనంతరం వై. శిఖామణి భాగతారిణి (రామచంద్రాపురం) భక్త ప్రహ్లాద హరికథాగానము చేసి భక్తులను ముగ్ధులను చేశారు. వీరికి డాక్టర్ పాణ్యం దక్షిణామూర్తి వయోలిన్ పైన, ఆర్. సుధాకర్ మృదంగం పైన చక్కటి వాద్య సహకారం అందచేశారు. కళాకారులను నిర్వాహకులు శాలువలతో సత్కరించారు. ఆదివారం జి. మునిలక్ష్మీ భాగతారిణి భక్త మార్కండేయ హరికథాగానము చేస్తారని భక్తులందరు సకాలంలో విచ్చేసి శ్రవణం చేయాలని కార్యక్రమ పర్యవేక్షకులు బుర్రా పద్మనాభశర్మ భాగవతులు విజ్ఞప్తి చేశారు.

## ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్‌పై ఎసిపికి కోట నీలిమ ఫిర్యాదు



ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ పైన చర్యలు తీసుకోవాలంటూ నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకరరాజుకి ఫిర్యాదు చేస్తున్న కోట నీలిమ, విశాల్‌సుధాం, బాధితులు.

**బేగంపేట డిసెంబరు7, ప్రభాతవార్త** చిరు వ్యాపారులపై బేగంపేట ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జులుం ప్రదర్శింస్తుండటాన్ని నిరసిస్తూ బేగంపేట లో సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డా.కోట నీలిమ నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకరరాజుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసారు. గత కొన్ని రోజులుగా జంట నగరాల పరిధిలోని రోడ్ల ఆక్రమణలను తొలగించేందుకు ఆపరేషన్ రోప్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా ప్రధాన రోడ్లతో పాటు ట్రాఫిక్ కు అంతరాయం కల్గించే విధంగా ఏర్పాటు చేసిన డబ్బాలను ట్రాఫిక్ పోలీసులు తొలగిస్తున్నారు. అయితే బేగంపేట ప్రకాశం నగర్‌లో బేగంపేట ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఒక ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వహకునికి చెందిన ఒక డబ్బాను తొలగించే విషయంలో సదరు షాపు నిర్వహకునికి ముందస్తు సమాచారం ఇవ్వకుండా డబ్బాను ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ తొలగించడంతో పాటు దురుసుగా వ్యవహరించడంపై వివాదం రాజుకుంది. ఈ విషయం తెల్సుకున్న కాంగ్రెస్ నాయకులు విశాల్ సుధాం ఈ విషయాన్ని మాట్లాడేందుకు ప్రయత్నించగా ఇన్స్‌పెక్టర్ సరైన సమాధానం ఇవ్వకుండా వెళ్లిపోవడంతో వారు ఈ విషయాన్ని విశాల్ సుధాం సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డా.కోట నీలిమ దృష్టికి తీసుకురావడంతో ఆమె ఆ ప్రాంతానికి చేరుకున్నారు. ఈ సమయంలో పెద్ద సంఖ్యలో ప్రకాష్ నగర్ లోని చిరు వ్యాపారులు తరలి వచ్చి తమ డబ్బాలను తొలగించుకోవాలని ట్రాఫిక్ పోలీసులు తమకు చెప్పి ఉంటే తాము స్వచ్ఛందంగా తొలగించేవారమని, అలా కాకుండా ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ తమపట్ల దురుసుగా వ్యవహరించి డబ్బాలను తొలగించారని, కొన్నింటిని ధ్వంసం చేసారని బాధితులు కోట నీలిమ కి వివరించారు. వారి సమస్య విన్న కోట నీలిమ ఈ విషయాన్ని ఇన్స్‌పెక్టర్ తో మాట్లాడేందుకు ప్రయత్నించగా పట్టించుకోకుండా వెళ్లిపోయారన్నారు, ఈ విషయంలో సీఐ నిర్లక్ష్యంపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని, లేకుంటే ఇన్స్‌పెక్టర్ పై పోలీసు ఉన్నత అధికారులకు సైతం ఫిర్యాదు చేయనున్నట్లు వారు ట్రాఫిక్ ఏసీపీ శంకరరాజుకు విజ్ఞప్తి చేసారు. ఈ విషయంలో తగిన విచారణ జరిపి తగిన చర్యలు చేపడతామంటూ ట్రాఫిక్ ఏసీపీ వారికి హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలకి తోడ్పాటు

### - పిజెటిఎయూ ఉపకులపతి అల్దాస్ జానయ్యకి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హామీ



**అత్తాపూర్ డిసెంబరు7, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. పరిపాలన భవనంలో విశ్వవిద్యాలయం ఉపకులపతిగా నూతనంగా నియమితులైన ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యని కలిసి అభినందించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అపార అనుభవం ఉన్న ఒక బిసి వ్యక్తిని విశ్వవిద్యాలయానికి మొదటిసారిగా ఉపకులపతిగా నియమించడం చాలా అభినందనీయమని ప్రకాష్ గౌడ్ అన్నారు. అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తదనంతరం ప్రకాష్ గౌడ్ ఉపకులపతి అల్దాస్ జానయ్య, రిజిస్ట్రార్ శివాజీ ఇతర విశ్వవిద్యాలయ అధికారులతో అనేక అంశాల గురించి విపులంగా చర్చించారు. విశ్వవిద్యాలయం భూములు, ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. భూములు రక్షణకు ప్రహరి గోడలని నిర్మించాలన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి తాను అన్ని విధాల తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఈ నెలలో నిర్వహించనున్న విశ్వవిద్యాలయ వజ్రోత్సవాల గురించి ఉపకులపతి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి వివరించారు. వాటిలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు. ఆహ్వానానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. వజ్రోత్సవాలకి కచ్చితంగా హాజరవుతానన్నారు. అదేవిధంగా వజ్రోత్సవ పైలాన్ ఏర్పాటుకి సుమారు 30 లక్షల రూపాయలు ఖర్చు అవుతాయని దానికి తోడ్పాటు అందించవలసిందిగా ఉపకులపతి ఎమ్మెల్యేని ప్రత్యేకంగా కోరారు. ఆ నిధుల్ని తన శాసన సభ నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి మంజూరు చేస్తానని ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు. పైలాన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కి ఉపకులపతి అల్దాస్ జానయ్య ధన్యవాదాలు తెలిపారు.

## భార్య చేతిలో భర్త దారుణ హత్య

### -ఏడాది తర్వాత వెలుగులోకి వచ్చిన నిజాలు

**హైదరాబాద్, డిసెంబరు 7 ప్రభాతవార్త** ఓ యువకుడు అనుమానాస్పదస్థితిలో మృతిచెందిన కేసుకు సంబంధించి నెలకొన్న మిస్టరీని ఏడాది తర్వాత కుల్సుంపురా పోలీసులు ఛేదించారు. మృతుడు ప్రమాదవశాత్తు మరణించలేదని అతడి భార్య, ఆమె సోదరి, స్నేహితురాలు కలిసి హత్య చేసి ఫిట్స్‌తో మృతిచెందినట్లుగా చిత్రీకరించారని ఎట్టకేలకు పోలీసులు నిర్ధారించారు. ఏడాది కిందట జరిగిన అనుమానాస్పద మృతి కేసు హత్యగా తేలిన నేపథ్యంలో శుక్రవారం విచారణ అధికారులు ఇన్‌స్పెక్టర్ సునీల్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌వర్మ, ఎస్ఐ కృష్ణవేణి కేసు వివరాలను వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమన్(35), కృష్ణవేణి భార్యాభర్తలు. వీరిద్దరూ కార్వాన్ హనుమాన్ కాలనీలో నివాసం ఉంటారు. భర్త డోలు వాయిద్యకారుడుగా పనిచేసేవాడు. భార్య స్థానికంగా ఓ ఆస్పత్రిలో హౌస్‌కీపింగ్ పనులు చేస్తుంటుంది. భర్త మద్యానికి బానిసవ్వడంతో ఆ దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. వారి ఇంటికి పక్కనే కృష్ణవేణి సోదరి యశోద ఒంటరిగా నివాసం ఉంటుంది. హాస్పిటల్‌లోని సెక్యూరిటీ గార్డు ప్రశాంతితో కృష్ణవేణికి స్నేహం ఏర్పడింది. సెప్టెంబరు 14, 2023న సుమన్ మద్యం సేవించి ఇంటికి వెళ్లాడు. కొంతసేపటికి అతడి భార్యతో పాటు వదిన, స్నేహితురాలు ఇంటికి చేరుకున్నారు. అంతా కలిసి ఎక్కడికి వెళ్లారు అంటూ సుమన్ వారిని దూషించాడు. అక్క, స్నేహితురాలిని తిడతావా? అంటూ భార్య భర్తను పక్కకు తోసేసింది. ముగ్గురు కలిసి ఇనుప రాడ్డుతో అతడిని గాయపరిచారు. అంతటితో ఆగకుండా వస్త్రంతో గొంతు బిగించి, దిండుతో ఊపిరాడకుండా చేసి చంపేశారు. ఘటనా స్థలంలోని ఆధారాలను చెరిపేసిన అనంతరం మృతదేహాన్ని ఉస్మానియాకి తీసుకెళ్లారు. అతడు అప్పటికే చనిపోయినట్లుగా వైద్యులు నిర్ధారించారు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేయగా తాగి కింద పడ్డాడన్నారు. మృతుడి సోదరుడు వారిపై అనుమానం వ్యక్తం చేయడంతో అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదుచేశారు. నాలుగు మాసాలకు పోస్టుమార్టం రిపోర్టు వచ్చింది. హత్య జరిగినట్లుగా ప్రాథమిక వివరాలు వెల్లడయ్యాయి. నిందితులను పోలీసులు విచారిస్తే హత్య చేసినట్లు వెలుగులోకి వచ్చింది.



సోమాజీగూడ విల్లా మేరి మహిళ కాలేజీలో జరిగిన కన్వెన్షన్‌లో పాల్గొన్న విద్యార్థులు

## సెక్స్‌వర్కర్ ముసుగులో మహిళ దోపిడీ

**బేగంబజార్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** విటులను ఆకర్షిస్తు వారినే బెదిరించి డబ్బులను దొచుకుంటున్న ఓమహిళాను సుల్తాన్‌బజార్ పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌చారి కథనం ప్రకారం... బిఎస్‌మక్తా ఏరియాలో ఉండే ముస్కాన్ దాబెల అలియాస్ అస్మాఉన్నిసా భర్త ఏడాది కింద మరణించారు. కుటుంబ పోషణ కోసం సెక్స్‌వర్కర్‌గా మారింది. రంగమహల్ చౌరస్తా వద్ద రాత్రి సమయంలో విటులను ఆకర్షిస్తూ అమాయకులను గుర్తించి బెదిరింపులకు పాల్పడుతుంది., బ్లేడుతో బెదిరించి అందినకాడికి దండుకుని వెళ్తుంది. ఫలక్‌నుమా ఏరియాకు చెందిన గులాం మస్తాన్ ఇటీవల అప్జల్‌గంజ్ నుంచి రంగమహల్‌చౌరస్తాకు వెళ్తుండగా అస్మాఉన్నిసా కనిపించడంతో నిలిచాడు. మాట్లాడుతూనే తన వద్ద ఉన్న బ్లేడ్‌తో ఇతనిపై దాడి చేసింది. సెల్‌ఫోన్లు, వెయ్యి రూపాయలు క్యాష్‌లాక్కుని పారిపోయింది. దీంతో బాధితుడు సుల్తాన్‌బజార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గతంలో ఇదే తరహాలో రెయిన్ బజార్ పోలీసుస్టేషన్‌లో పరిధిలో కేసు నమోదు అయినట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసచారి తెలిపారు

## కూలిన ఆలయ స్వాగత ద్వారం

### -పలువురికి స్వల్ప గాయాలు ..ఆలయ కమిటి నేతలపై కేసు నమోదు



రామంతాపూర్ డీమార్ట్ వద్ద నిర్మాణంలో ఉన్న ఆలయ స్వాగత ద్వారం కూలిపోయిన దృశ్యం.

**ఉప్పల్, డిసెంబరు 7 ప్రభాతవార్త :** రామంతాపూర్ ప్రధాన రహదారిలో డీమార్ట్ వద్ద నిర్మిస్తున్న స్వాగత ద్వారం కూలి పలువురు స్వల్ప గాయాలకు గురైన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. నిర్మాణంలో ఉన్న సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ప్రమాదవశాత్తు కూలిపోయింది. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. పలువురు స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. అనుమతి లేకుండా స్వాగత ద్వారం నిర్మాణం చేపట్టిన ఆలయ కమిటి నేతలపై కేసు నమోదు చేసినట్లు సిఐ ఎలక్షన్‌రెడ్డి తెలిపారు.



రోడ్డు పనులను చేయిస్తున్న కిసాన్ సెల్ అధ్యక్షులు బాల్ రాజ్

## రోడ్డు మరమత్తులు ప్రారంభం

**కడ్తాల్, డిసెంబరు 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మక్తమాధారం నేదునూరు రోడ్డు గుంతల మయంగా కావడంతో కడ్తాల్ మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు అర్కోటం బాల్ రాజ్ తన సొంత ఖర్చులతో రోడ్డు మరమత్తులను చేయించారు. నేదునూరు నుంచి మక్తమధారం గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సులకు గుంతల రోడ్డు ఉండడంతో ఇబ్బందిగా మారింది. ప్రజల ఇబ్బందులను గుర్తించిన కిసాన్ సెల్ బాల్ రాజ్ రోడ్డును జెసిబి సాయంతో మరమత్తులు చేయించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విలేకరి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్, సత్య నారాయణ, డ్రైవర్ బండి శ్రీనివాస్, కన్నయ్య పాల్గొన్నారు.

## లక్ష్యం కొరకు చిత్తశుద్ధితో కృషి చేయాలి

### మాజీ సీబీఐ డైరెక్టర్ లక్ష్మీనారాయణ



వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న వివి.లక్ష్మీనారాయణ

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 7, ప్రభాత వార్త:** విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యసాధన కొరకు పాజిటివ్ ఆలోచనలతో ముందుకు సాగాలని మాజీ ఆడిషనల్ డీజీపీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ వివి. లక్ష్మీనారాయణ అన్నారు. పోచారం మున్సిపల్ సింగపూర్ టౌన్‌షిప్ పరిధిలో గల ఏసీఈ గ్రౌండ్‌లో మేడిపల్లి సెజ్ ఇంర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఫోన్ స్మార్ట్ కావడం కాదు విద్యార్థులు స్మార్ట్ కావాలని అన్నారు. విద్యార్థులు బాల్యం నుండే సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. తాము ఎంచుకున్న లక్ష్యం కొరకు ఆత్మవిశ్వాసంతో కృషి చేస్తే ఎదైనా సాధించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు నృత్య ప్రదర్శనలతో పాటు సాంస్కతిక కార్యక్రమాలు ప్రదర్శించగా చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పర్యావరణ వేత్త మిట్టపలి సురేశ్ గుప్తా, పాఠశాల డైరక్టర్ రోహిత్‌రెడ్డి, ప్రిన్సిపల్ సీతామహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ చైత్ర, విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా యుగంధర్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 7, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆకిటి యుగంధర్‌రెడ్డి నియమితులైనట్లు శనివారం నాడొక ప్రకటనలో తెలిపారు. తాను కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు చేస్తున్న కృషికి ఫలితంగా మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి తనకి దక్కినట్లు తెలిపారు. తనకు పదవి కేటాయించడంతో పార్టీ బలోపేతం కొరకు పార్టీ పెద్దల నమ్మకాన్ని వమ్ముచేయకుండా చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు.

## నాణ్యతగా నిర్మాణాలు చేపట్టాలి

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, డిసెంబరు 7 ప్రభాతవార్త :** షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. పిల్లర్ల గుంతలకు సంబంధించిన సిమెంటు పనులను దగ్గరుండి చూశారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, అద్భుతమైన నాణ్యతతో కట్టడాలు ఉండాలని తెలిపారు. ఖర్చుకు వెనకాడకుండా మంచి క్వాలిటీతో పకడ్బంధీగా పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ విషయాలను ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పనులు చక్కగా ఉండాలని, ఎలాంటి ఒడిదుడుకులు అవసరం లేదని, నిర్మాణం విషయంలో ఏ అంశాన్ని అయినా తనతో నేరుగా ఏ సమయంలోనైనా ప్రస్తావించవచ్చని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, కృష్ణారెడ్డి, రఘు నాయక్, పురుషోత్తం రెడ్డి, రాజేష్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్‌కు సన్మానం



బాబర్‌ఖాన్, కృష్ణారెడ్డిలను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, డిసెంబరు 7 ప్రభాతవార్త :** షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్ తదితర నాయకులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగెళ్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, కొందుర్గు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డిలను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తంగెళ్లపల్లి శంకర్, కత్తి చంద్రశేఖరప్ప, ముబారక్, సయ్యద్ ఖదీర్, వీరమోని యాదయ్య, మహ్మద్ ఇబ్రహీం, చౌదరిగూడ మండల పార్టీ అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ శానిటైజేషన్ సిబ్బంది నిరసన

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 7 ప్రభాతవార్త:** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న శానిటైజేషన్ సిబ్బంది శనివారం ఉదయం విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర మున్సిపల్ శాఖ ఈ మధ్యకాలంలో శానిటైజేషన్ సిబ్బంది హాజరు విధానాన్ని ఆన్‌లైన్ ద్వారా కఠినతరం చేయడంతో సిబ్బంది జీతబత్యాలపై కొంత ఇబ్బంది ఏర్పడడం కారణం గా నిరసన తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకొని శానిటైజేషన్ సిబ్బందితో మాట్లాడి నచ్చజెప్పారు. నిరసనను విరమించి విధుల్లోకి వెళ్ళారు.

### 15వ ఎడిషన్ ప్రారంభం

అమేజాన్‌ఫ్యాషన్ తమప్రసిద్ధి చెందిన వార్డ్ రోబ్ రిఫ్రెష్ సేల్ 15వ ఎడిషన్‌ను ప్రకటించింది. ఇది డిసెంబర్ 6వ తేదీనుంచి 11వరకు షాపర్స్‌ను ఆకర్షించనుంది. ఈ శీతాకాలం ఫ్యాషన్ వైభవం దుస్తులు యాక్ససరీస్ బ్యూటీ మరియు జ్యువలరీలలో విస్తారమైన స్టైల్స్‌ను వాగ్ధానం చేసింది.



దివ్యాంగుల దినోత్సవం జరుపుకున్న విద్యార్థులు

## దివ్యాంగులను ఆదరించాలి : ఎంఈఓ

**నందిగామ డిసెంబరు 7 ప్రభాతవార్త** దివ్యాంగులు సమాజంలో ఓ భాగమని, వారిని ఆదరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నందిగామ మండల విద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నందిగామ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ భవిత కేంద్రాలు దివ్యాంగులకు అండగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రత్నయ్య, ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు యమున, ఎన్ కవిత తదితరులు ఉన్నారు.

## సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన హోంగార్డ్

**నందిగామ డిసెంబరు 7 ప్రభాతవార్త** ఎన్నోఏళ్లుగా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వరాల జల్లు కురిపించారు. వారి దినసరి వేతనంతో పాటు అలవెన్సులు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయడం పట్ల నందిగామ మండల కేంద్రానికి చెందిన హోంగార్డ్ బి బంటు శనివారం హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాదులో జరిగిన హోం శాఖ విజయోత్సవ వేడుకల్లో హోంగార్డుల దినసరి వేతనాన్ని రూ.921నుండి రూ.1,000 దాక పెంపు, పరేడ్ అలవెన్స్ నెలకు రూ.100నుండి200లకు పెంచుతున్నట్లు నిర్ణయం తీసుకోవడం గర్వకారణమన్నారు. హోంగార్డులు దురదృష్టవశాత్తు సహజమరణం పొందిన, ప్రమాదాలు జరిగి మరణించిన రూ.5లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చలివేంద్రిడలో భక్తిశ్రద్ధలతో పడిపూజ



సురేష్ గురుస్వామి నిర్వహించిన పడిపూజ

**నందిగామ డిసెంబరు 7 ప్రభాతవార్త** స్వామి దిత్తత తోం తోం.. అయ్యప్ప దిత్తత తోంతోం.. స్వామియే శరణమయ్యప్ప అంటూ చలివేంద్ర గూడ మారుమోగింది. నందిగామ మండలం చలివేంద్ర కూడా గ్రామానికి చెందిన గురు స్వామి గోవుసురేష్ యాదవ్ ఇంట్లో శనివారం శ్రీ గిరీష్ నాయర్ గురు స్వామి ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించారు. అయ్యప్ప స్వాముల పాటలు, ప్రత్యేక పూజలు, అధ్యంతం భక్తుశ్రద్ధలతో కొనసాగాయి, ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల అయ్యప్ప స్వాములు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పడిపూజ సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం

### పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న రామ్మోహన్ రెడ్డి

**పరిగి డిసెంబరు 7 ప్రభాతవార్త:** ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా శనివారం పరిగి మున్సిపల్ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా, బలోపేతం చేయడానికి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు దోహదపడతాయని తెలిపారు. అమ్మ చేతి వంట నాణ్యతను అందించాలని నిర్వాహకులను కోరారు. అనంతరం రామ్ నగర్ అంబేద్కర్ భవన్ లో ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో మూడు నెలలు ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న 60 మంది ఎస్సీ మహిళలకు కుట్టు మిషన్లు సర్టిఫికెట్లు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అందజేశారు.. ఈ కార్యక్రమంలో బీసీ మేనేజింగ్ డైరెక్టర్ క్షితి తేజ, పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కమిషనర్ వెంకటయ్య, పరిగి జెసి ఉమా హారతి పాల్గొన్నారు.

## పరిగి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు

**పరిగి డిసెంబరు 7 ప్రభాతవార్త :** పరిగి మున్సిపాలిటీలో ఎస్సీ స్మశాన వాటిక పనులను శనివారం పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ ,కౌన్సిలర్ బొంబాయి నాగేశ్వర్ ప్రారంభించారు. పరిగి పురపాలక సంఘ పరిధిలో గల ఆరో వార్డుల్లో ఎర్రగడ్డ పల్లి, సుల్తాన్ నగర్ ఎస్సీ స్మశాన వాటిక పనులను 5 లక్షల రూపాయలతో ప్రారంభించామని, పరిగి పురపాలక పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామని చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో పురపాలక కౌన్సిలర్స్ వెంకటేష్ , శ్రీనివాస్ , నాయకులు మొగులయ్య, భీమన్న, యాదయ్య నరేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బిజెపి బైక్ ర్యాలీ



సమావేశంలో మాట్లాడుతున్న మాధవ్‌రెడ్డి

**పరిగి డిసెంబరు 7 ప్రభాతవార్త :** బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను నిరసిస్తూ శనివారం పరిగి నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి బైక్ ర్యాలీ నిర్వహించి, పరిగి పట్టణంలో సమావేశాన్ని నిర్వహించారు. మహమ్మదాబాద్ నుంచి కులకచ్చర్ల, చౌడపూర్, దోమ మండలాల మీదుగా పరిగి వరకు బైక్ ర్యాలి నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే రోజులు దగ్గర ఉన్నాయని, ఏడాది గడిచిన కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటి పథకాలను అమలు చేయకుండా, ప్రజలను మోసం చేసిందని ప్రభుత్వంపై బిజెపి జిల్లా అధ్యక్షులు కూకట్ మాధవ్ రెడ్డి విమర్శించారు. స్థానిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ బలపడి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని మాధవ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ముఖ్య నాయకులు, ఓబిసి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప ,. మేడ్చల్ జిల్లా ఇన్చార్జి గిరి శ్రీనివాస్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, ప్రహ్లాద రావు,. జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య సీనియర్ నాయకులు ఘనపురాం వెంకటయ్య, ఎ.వి రాములు. పెంటయ్య గుప్తా,రాము యాదవ్, యాదయ్య,అసెంబ్లీ కన్వీనర్ నరసింహ, అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ నాయక్, పాల్గొన్నారు.

## గీతా జయంతి భగవద్గీత కంఠస్థ పోటీలు

**కేశంపేట డిసెంబరు 7 ప్రభాతవార్త** కిషన్ ప్రభు గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో శనివారం కేశంపేట మండల కేంద్రంలో ని ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో మండల స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలను నిర్వహించినట్లుగీతా ప్రచార సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఉమ్మెంతల మహేష్ తెలిపారు. ఈ పోటీలలో గ్లోబల్ స్కూల్ కేశంపేట, ఆదర్శ స్కూల్ కేశంపేట, ఆర్.వి స్కూల్ కొత్తపేట పాఠశాలలకు చెందిన మొత్తం 44 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కేశంపేట తాజా మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి , మాజీ సర్పంచ్ అమృతమ్మ, మఠం శేఖర్ అయ్య, తలసాని సుదర్శన్ రెడ్డి, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ చారి, వెంకట్ రెడ్డి రవీందర్, గీత ప్రచార సమితి సభ్యులు బోడ రంగయ్య పాల్గొన్నారు.



సత్యసాయి చిత్రపటానికి పూజలు చేస్తున్న సేవా సమితి సభ్యులు

## పర్తియాత్రలో ఆమనగల్లు సత్యసాయి భక్తులు

**ఆమనగల్లు, డిసెంబరు 7,ప్రభాతవార్త:** ఆమనగల్లు శ్రీసత్యసాయి సేవా సమితి సభ్యులు అనంతపురం పుట్టపర్తి సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి సత్యసాయిబాబా మందిరాన్ని సందర్శించారు. డిసెంబర్ 6 నుండి 8 వరకు జరుగుతున్న పర్తియాత్ర ప్రత్యేక కార్యక్రమంలో వీరు పాల్గొని అక్కడ జరుగుతున్న కార్యక్రమాలకు సేవలందించనున్నారు. రంగారెడ్డి జిల్లా టీంతో కలిసి ఆమనగల్లు శ్రీసత్యసాయి సేవా సమితి సభ్యులు కన్వీనర్ దొంతు శ్రీను, ఆమనగంటి సంజీవ్‌కుమార్, ఆర్టీఏ ఏజెంట్ శేఖర్, ఎన్ఆర్ పభాకర్, దాస శ్రీనివాస్, పోలిశెట్టి శ్రీనివాస్, నాగిళ్ళ శంకర్‌తోపాటు పలువురులు హాజరైనారు. ఈసందర్భంగా వారు మూడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలలో పాలు పంచుకుని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని వారు తెలిపారు. శనివారం వీరంతా అన్నప్రసాద కార్యక్రమంలో సేవలు అందించారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



తిరుమల శ్రీవారి సన్నిధిలో కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, డిసెంబరు 7, ప్రభాతవార్త:** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సన్నిహితులతో కలిసి తిరుపతి వెళ్ళిన నారాయణరెడ్డి శ్రీవేంకటేశ్వరస్వామి మొక్కులు తీర్చుకున్నట్లు వెళ్ళడించారు. ఎమ్మెల్యేగా విజయం సాధించి ఏడాది కాలం పూర్తి చేసుకోవడంతో తిరుపతి వచ్చినట్లు ఆయన వివరించారు. శ్రీవారి ఆశీర్వాదంతో భవిష్యత్తులో ప్రజాసంక్షేమం కోసం నిరంతరం మరింత కృషి చేస్తానన్నారు, తిరుపతిలో ఆలయ మర్యాదలు పొందినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

**ఆమనగల్లు, డిసెంబరు 7, ప్రభాతవార్త:** సమగ్ర సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆసంఘం డిమాండ్ చేసింది. రాష్ట్రశాఖ పిలుపు మేరకు మండల స్థాయిలో నిరసనలు పూర్తి చేసుకున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఆమనగల్లు మండలానికి చెందిన సమగ్ర సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరైనారని మండల ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం తెలిపింది. కలెక్టర్ కార్యాలయం వద్ద బైఠాయించి విద్యాశాఖలో విలీనం చేయాలని ధర్నా నిర్వహించామన్నారు. అనంతరం తమ డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్‌కు అందజేసినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో ఆమనగల్లు సీఆర్‌పీలు కిషన్‌నాయక్, షేక్ అహ్మద్, కేజీవీబీ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

## శ్రీవారి ఆలయంలో సుబ్రహ్మణ్య షష్టి ప్రత్యేక పూజలు

**కొడంగల్,డిసెంబరు 7ప్రభాతవార్త**

పేదల పెన్నిదిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం వేళల్లో స్వామివారి సుప్రభాత సేవ అనంతరం శ్రీ వరహాస్వామి ఆలయ ఆవరణలో ఉన్న శ్రీ సుభ్రహ్మణ్య స్వామి వారికి విశేషంగా పాలు పెరుగు తేనె నెయ్యి పసుపు చందనం తదితర సుగంధద్రవ్యాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించారు. అభిషేకం అనంతరం శ్రీసుబ్రహ్మణ్య స్వామి వారికి విశేష అర్చనలు నిర్వహించి బెల్లం పొంలి ప్రసాదం నివేదన చేశారు. అభిషేక పూజా కార్య క్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

**బొంరాస్‌పేట్,డిసెంబరు 7ప్రభాతవార్త** ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కును అందజేశారు. శనివారం మండల పరిధిలోని ఎరుపుమల్ల గ్రామానికి చెందిన కమ్మరి రాములు అనారోగ్యంతో మరణించడంతో సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.36000 చెక్కును మాజీ మార్కెట్ కమిటీ చైర్మేన్ వెంకట్‌రాములుగౌడ్, జిల్లా కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షులు అంజిల్‌రెడ్డి, ఎరుపుమల్ల గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎల్లప్ప తదితరులు కమ్మరి రాములు కటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాములు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు ప్రవీణ్‌కుమార్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నాగరాజు గౌడ్, సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం సహాయ నిధి పేదలకు వరం

**కొడంగల్,డిసెంబరు 7ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి సహయ నిధి పేదలకు ఓ వరంలాంటిదని కాంగ్రేస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి సోమశేఖర్, కాంగ్రేస్ పట్టణ అధ్యక్షులు దాము అన్నారు. కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన ఎం.వెంకటేష్‌కు ముఖ్యమంత్రి సహయ నిధి నుంచి మంజూరైన చెక్కును శనివారం వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపద సమయంలో ఆదుకునేందుకు సీఎం సమయ నిధి ఎంతో దోహదపడుతుందన్నారు.

### ఫీజు రియబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

### 10న సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడి

### బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్

**తాండూరు, డిసెంబరు 7, ప్రభాతవార్త :** విద్యార్థులకుఫీజ్ రియంబర్స్‌మెంట్‌తో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల స్కాలర్ షిప్‌ల కోసం ఈనెల 10న తాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల భవిస్యత్తును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్లు, ఆర్డీఓ కార్యాలయాల ముట్టడి చేపట్టాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ క్రిష్ణయ్య పిలుపు మేరకు నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నేతలు పాల్గొని విజయవంతం చేయాలని రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు.



రెవెన్యూ సిబ్బందికి సమ్మతి పత్రాలను అందిస్తున్న రైతులు

## పారిశ్రామిక కారిడార్‌కు రెండవ రోజు ప్రజాభిప్రాయ సేకరణ

**దుద్యాల,డిసెంబరు 7, ప్రభాతవార్త:** మండలంలో ఇండస్ట్రియల్ క్యారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం భూసేకరణను చేపట్టిన విషయం తెలిసిందే. శుక్రవారం హకీంపేట్ గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించిన రెవెన్యూ అధికారులు శనివారం సైతం రైతుల, ప్రజల అభిప్రాయాలను సేకరించారు. హకీంపేట గ్రామంలో 351 ఎకరాల ప్రభుత్వ భూమి, 146.37 ఎకరాల పట్టాభూమి మొత్తం 497.34 ఎకరాలు సేకరించినున్నారు. శనివారం హకీంపేట్ గ్రామంలో రెవెన్యూ సిబ్బందిని ఏర్పాటు చేశారు. భూములు ఇవ్వడానికి సమ్మతం తెలిపిన రైతుల యొక్క ఫారాలు, సంబంధిత డాక్యుమెంట్స్ ను రెవెన్యూ సిబ్బంది సేకరించారు. శనివారం నాడు 73 మంది రైతులు తమకు సంబంధించిన భూములు ఇవ్వడానికి సమ్మతం తెలిపినట్లు మండల తహసిల్దార్ కిషన్‌నాయక్ తెలిపారు.

## ఎయిర్‌గన్‌తో కాల్పుల బెదిరింపులు



పోలీసులు స్వాధీనం చేసుకున్న ఎయిర్‌గన్

**షాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త :**

ఎయిర్‌గన్‌తో కాల్పులు జరిపి బెదిరింపులకు పాల్పడిన ఘటన శుక్రవారం షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం....ముద్దెంగూడకు చెందిన ఖానాపురం లక్ష్మీనారాయణ తన పొలం పక్కన ఉన్న రియాజ్ సనాయ్ పొలంలో పశువులు మేపుతున్నాడు. ఈక్రమంలో అదే గ్రామానికి చెందిన రాంచంద్రయ్య రియాజ్ సనాయ్‌కు ఈ విషయం తెలిపాడు. దీంతో ఆయన కోపంతో తన వద్ద ఉన్న ఎయిర్‌గన్‌తో లక్ష్మీనారాయణను బెదిరిస్తూ ఒక రౌండ్ కాల్పులు జరిపాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు తుపాకిని స్వాదీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి నిరంతరం కృషి

### చేవెళ్ల ఎమ్మెల్యే, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి



గ్రంథాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి

**షాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త :** గ్రంథాలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం షాబాద్‌లో రూ.80 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....బీసీ, మైనార్టీ, సోషల్ వెల్ఫర్ రెసిడెన్షియల్ స్కూల్స్, కళాశాలలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తుందన్నారు. పోటీ ప్రపంచంలో గ్రంథాలయాలు విద్యా బాండాగాకాలుగా నిలిస్తూ కీలకపాత్ర పోషిస్తున్నాయని, భవన ఆవరణలో మంచి అక్సిజన్, నీడను ఇచ్చే చెట్లను పెంచాలన్నారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, చేవెళ్ల ఏఎంసీ చైర్మెన్ పెంటయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీలు తమ్మలి రవీందర్, కుమ్మరి చెన్నయ్య, ఆశోక్, మల్లేష్, మాజీ సర్పంచులు ప్రతాప్‌రెడ్డి, ఖాజామియా, జంగయ్య, నర్సింలు, ఆంజనేయులు, నాయకులు చేవెళ్ల స్వామి, అక్తర్‌పాష, అన్వర్, రాహుల్, గౌరీశ్వర్, ఖుద్దూస్, సత్యం, గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి మనోజ్‌కుమార్, అధికారులు ప్రతాప్, శ్వేత తదితరులు ఉన్నారు. అనంతరం నాగర్‌కుంట గ్రామంలో బస్సు షెల్టర్‌ను ప్రారంభించారు. బొబ్బిలిగామ, లక్ష్మారావుగూడలో అయ్యప్ప పడిపూజలో పాల్గొన్నారు.

### వ్యక్తి అదృశ్యం

**షాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త :** వ్యక్తి అదృశ్యమైన సంఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం....షాబాద్‌కు చెందిన పటేల్‌గూడ సురేష్(35) నెల క్రితం ఇంట్లో నుండి చెప్పకుండా వెళ్లిపోయాడు. అప్పటి నుండి బంధువుల వద్ద, చుట్టుపక్కల గ్రామాల్లో ఎంత వెతికిన అచూకి లభించలేదు. అతని ఎత్తు 5.7, రెడ్ కలర్ టీషర్ట్, బ్లాక్ కలర్ ప్యాంటు వేసుకుని వెళ్లాడు. అతని తండ్రి పటేల్‌గూడ రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యేపై దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

### పోలీసులకు ఫిర్యాదు చేసిన డీసీసీ గిరిజన విభాగం అధ్యక్షులు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, డిసెంబరు 7 ప్రభాతవార్త :** సోషల్ మీడియా వేదికగా బడుగు బలహీన వర్గాలకు చెందిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై రాజకీయ కుట్రతో కొంతమంది ఉద్దేశ్యపూర్వకంగా పోస్టులు పట్టడం, అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీసీసీ గిరిజన విభాగం అధ్యక్షుడు శ్రీను నాయక్ శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఎమ్మెల్యేపై ఇలాంటి వికృత చేష్టలు మానుకోవాలని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు సాయిలు, సింగపాక అనిల్ కుమార్, యువ నాయకుడు జాంగారి రవి, నెహ్రూ నాయక్, చించోడ్ శ్రీధర్, యాదయ్య, దేవగిరి కృష్ణ, రాజు, శివ తదితరులు ఉన్నారు.

## నవోదయ విద్యాలయానికి కేంద్ర కేబినెట్ ఆమోదం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**కేశంపేట డిసెంబరు 7 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు రొల్లు రఘురామ్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశబ్దాల నుండి మహబూబ్ నగర్ పార్లమెంట్లో నవోదయ పాఠశాల ఏర్పాటు కాలేదు కానీ మన పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ కృషితో ఎంపీగా ప్రమాణస్వీకారం చేసిన మూడు నెలల్లోనే 90 కోట్ల బడ్జెట్ తో నవోదయ పాఠశాల తీసుకరావడం ఎంతో శుభ పరిమాణం అని అన్నారు. పని చేసే నాయకులను ఎన్నుకుంటే మంచి ఫలితాలు ఉంటాయని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ప్రతి సంవత్సరం 600మంది విద్యార్థులు 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఉన్నతమైన విద్యను అందించి ఐఏఎస్ ఐపీఎస్, లను



తయారు చేసిన ఘనత నవోదయ పాఠశాలలది అని అన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్లో నూతనంగా రెండవ నవోదయ పాఠశాలను తెచ్చిన మహబూబ్ నగర్ ఎంపీ అరుణమ్మ కు నియోజకవర్గ ప్రజల తరుపున బిజెపి కార్యకర్తల తరపున విష్ణువర్ధన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధానకార్యదర్శి పద్మ కృష్ణయ్య ముదిరాజ్, అనేమోని కృష్ణ యాదవ్, పగిటిపాల కోటి తదితరులు ఉన్నారు.

